క్లుప్తంగా

లోకల్ సీడ్‌కు ప్రాధాన్యమివ్వాలి



శాయంపేట : నర్సరీల్లో త్వరగా మొలకెత్తే లోకల్ సీడ్‌కు ప్రాధాన్యమివ్వాలని డీఆర్డీఓ నాగ పద్మజ అన్నారు. మండలంలోని సూర్యానాయక్‌తండాలో ఏర్పాటు చేసిన నర్సరీని ఆమె మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నర్సరీల్లో కానుగ, చింత, గులమొహర్, కుంకుడు, కరివేపాకు, మునగ, బొప్పాయి విత్తనాలను విత్తాలని అన్నారు. లోకల్ కటింగ్స్, పూలక్రోటాన్స్ మొక్కలు పెంచాలని, ప్రైమరీ బెడ్లలో విత్తనాలు నాటాలని సూచించారు. అలాగే మండలంలోని సూర్జహన్‌పల్లి, కాట్రపల్లి, రాజుపల్లి, సాధోనిపల్లి, వసంతాపూర్, గంగిరేణిగూడెం, కొప్పుల, జోగంపల్లి, పెద్దకోడెపాక, గోవిందాపూర్‌లో ఏర్పాటు చేసిన నర్సరీలను ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి సందర్శించి పలు సూచనలు చేశారు. ఏపీఓ అనిత, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

పరకాల : పట్టణ రజక సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మామిళ్లపల్లి సారంగపాణి, ప్రధానకార్యదర్శిగా మాదాసి రాంమూర్తి, ఉపాధ్యక్షులుగా పోచనపల్లి లక్ష్మణ్, నేరేళ్ల రవి, సహాయ కార్యదర్శులుగా మామిళ్లపల్లి బుచ్చిబాబు, పైండ్ల సాంబయ్య, వైనాల నరసింహారాములు, నాగునూటి సమ్మయ్య, కోశాధికారిగా మిడిదొడ్డి గణేష్‌తోపాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వినియోగదారులు సహకరించాలి

ధర్మసాగర్ : విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తినప్పుడు వినియోగదారులు సమాచారం ఇవ్వాలని విద్యుత్‌శాఖ హనుమకొండ రూరల్ ఏడీఈ దానయ్య మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. విద్యుత్ లైన్, టాన్స్‌ఫార్మర్, సర్వీస్ వైరులో సమస్యలు, ఇతర విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తినప్పుడు సిబ్బందికి సమాచారం ఇవ్వకుండా వినియోగదారులు ఎలాంటి ప్రయత్నాలు చేయొద్దని తెలిపారు.

23లోగా దరఖాస్తు చేసుకోవాలి

శాయంపేట : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 6,7,8,9వ తరగతిలో మిగిలిన సీట్లను భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ సుభాషిణిదేవి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 23వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష రాష్ట్ర వ్యాప్తంగా సూచించిన పరీక్ష కేంద్రాల్లో ఏప్రిల్ 21వ తేదీన ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రవేశ పరీక్ష పూర్తి వివరాలకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వెబ్‌సైట్ టీఎస్ డబ్ల్యూఆర్ఐఈఎస్.ఇన్‌ను వీక్షించాలని ఆమె సూచించారు.

దిలీప్‌కు నివాళి



శాయంపేట : మండలంలోని రాజుపల్లి గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థి ఆవుల దిలీప్ ఆన్‌లైన్ యాప్‌లో మోసపోయి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. కాగా మహేశ్వర మున్నూరుకాపు సంఘం గౌరవ అధ్యక్షుడు చింతనిప్పల రాజమల్లయ్య, మాజీ సర్పంచ్ గజ్జెల లావణ్యరాజు, సభ్యులు రవీందర్, నర్సయ్య, మొగిలి, రమేష్, బుచ్చయ్య, సాంబయ్య, రాజు, సతీష్, దేవేందర్, మహేందర్ బాధిత కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రూ. 5వేలు ఆర్థికసాయం అందించారు.

హమాలీ యూనియన్ ఎన్నిక



శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలో హమాలీ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు గౌరవ అధ్యక్షుడు కోగిల కిషన్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా కోగిల సంపత్, ఉపాధ్యక్షుడిగా కోగిల కిరణ్, దాడువాయిలుగా శరత్, సంపత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

నేడు త్రీఫేజ్‌కు అంతరాయం

వేలేరు : మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల కారణంగా బుధవారం సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు త్రీఫేజ్ సరాఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ కుమారస్వామి తెలిపారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి



ధర్మసాగర్ : మాట్లాడుతున్న సీఐ మహేందర్



వేలేరు : కవాతు చేపట్టిన పోలీసులు

- సీఐ మహేందర్
- గ్రామాల్లో కేంద్ర బలగాల కవాతు
- పార్లమెంట్ ఎన్నికలకు ప్రజలు సహకరించాలని సూచన

ధర్మసాగర్ : అర్హులందరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని సీఐ మహేందర్ కోరారు. మండలంలోని నారాయణగిరి, ముప్పారం, ధర్మసాగర్ గ్రామాల్లో మంగళవారం పారామిలటరీ బలగాలు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించాయి. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రధాన వీధుల్లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించి ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాల వద్ద ఎవరైనా చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజు, ఏఎస్సైలు, పోలీస్ సిబ్బంది, పారా మిలటరీ బలగాలు పాల్గొన్నాయి.

వేలేరులో..

వేలేరు : మండలంలోని ఎర్రబెల్లి, చింతలతండా గ్రామాల్లో ఎస్సై డి.హరిత కేంద్ర బలగాలతో కలిసి మంగళవారం కవాతు నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటుహక్కు పౌరులకు వజ్రాయుధమని అన్నారు.

పశువులను కాపాడుకోవాలి



పాడిరైతులకు అవగాహన కల్పిస్తున్న శ్రీనివాస్

ఐనవోలు : రైతులు తమ పశువులను కాపాడుకోవాలని జిల్లా పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకుడు డాక్టర్ శ్రీనివాస్ సూచించారు. పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం, మామునూరు పశువైద్య కళాశాల, జిల్లా పశుసంవర్ధక శాఖ సహకారంతో జాతీయ సేవా పథకంలో భాగంగా మండలంలోని పెరుమాండ్లగూడెం, వెంకటాపురం గ్రామాల్లో మంగళవారం ప్రత్యేక పశువైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 40 పశువులకు గర్భకోశ సంబంధిత వ్యాధుల చికిత్స, చూడి నిర్ధారణ పరీక్షలు, 310 పశువులకు మెడిసిన్ చికిత్స అందించినట్లు తెలిపారు. అనుభవాజ్ఞులైన పశువైద్యులతో పశువులకు చూడి పరీక్షలు, గర్భకోశ వ్యాధుల పరీక్షలు, గాలికుంటు వ్యాధి టీకాలు చేయించినట్లు తెలిపారు. పాడిపశువులు తిరిగి పొర్లకుండా మెరుగైన యాజమాన్య పద్ధతులు, ఇతర సమస్యలపై అవగాహన, మెళకువలు, సూచనలు ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పశువైద్య కళాశాల అధ్యాపక బృందం డాక్టర్లు విజయలక్ష్మి, ఉషారాణి, అమృత్‌కుమార్, సురేష్, సునీల్, రమేష్, సంపత్‌కుమార్, రమ్య, విజయభాస్కర్, రాజశ్రీ,అశోక్, వంశీకృష్ణ, శ్రీను, ప్రీతి, అనూష, తేజతో పాటు స్థానిక పశువైద్యులు వినయ్, విక్రమ్, పార్థసారథి 39 మంది పశువైద్య కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆడిట్‌కు రికార్డులను సిద్ధం చేయండి



రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

వర్ధన్నపేట : గ్రామైక్య సంఘాల ప్రతినిధులు, వీఓ సహాయకులు 2023–24 ఆర్థిక సంవత్సర శాసనాత్మక ఆడిట్‌కు రికార్డులను సిద్ధం చేయాలని డీఆర్డీఏ సెర్ప్ ఏపీఎం వీర్ల వేణు సూచించారు. మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో రికార్డులను మంగళవారం అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నేటి (ఈనెల 20) నుంచి 26 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో అంతర్గత ఆడిట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. పుస్తక నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సంబంధిత వీఓఏలపై శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సమావేశంలో మండల సమైక్య అధ్యక్షురాలు అరుణ, సీబీఓ ఆడిటర్ సంపత్, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, సీసీలు గోలి కొమురయ్య, రమేశ్, అనిల్, ఎంఎస్సీ రేవతి, సిస్టం ఆపరేటర్ మురళి, వీఓఎలు సుభద్ర, శోభ, స్రవంతి, ఆకారపు అనిత, కొండేటి సుమన్, మంజుల, కవిత, జ్యోతి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

గుడిసెవాసులకు కనీస సౌకర్యాలు కల్పించాలి



ఖిలా వరంగల్: రామసురేందర్(జక్కలొద్ది) గుడిసెవాసులకు కనీస సౌకర్యాలు కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి పిలుపునిచ్చారు. మంగళవారం శివనగర్‌లోని సీపీఐ తమ్మెర భవనంలో రామ సందీప్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి నివాసాలు ఏర్పాటు చేసుకున్నా విద్యుత్ సరఫరా, వీధిదీపాలు లేక కాలనీవాసులు చీకట్లో జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జక్కలొద్దిలో 2700 కాలనీవాసులకు కనీస సౌకర్యాలు కల్పిస్తూ, ప్రభుత్వ స్థలాలకు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, రేషన్‌షాపు కౌంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో మతతత్వ పార్టీ బీజేపీకి సరైన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్‌మియా, దండు లక్ష్మణ్, ఎలేందర్, యాకాంబ్రాచారి, రాజేందర్, గుజ్జ చందు, అనిల్, రాజు, భరత్, శివ, శ్యామ్, వెంకటేశ్వర్లు, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందాలి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌నాయక్

నర్సంపేట : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ ఆకాంక్షించారు. మండల కేంద్రంలో గోపనపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగార్జున అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ముఖ్యనాయకుల సమావేశంలో శ్రీనివాస్‌నాయక్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడానికి కృతనిశ్చయంతో ఉందన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించడంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు చొరవ చూపాలని సూచించారు. అర్హులందరికీ పథకాలు వర్తింపజేయాలని తెలిపారు. సమావేశంలో మల్లికార్జునస్వామి ఆలయ కమిటీ చైర్మన్ రాధిక, రాజు, నాయకులు పాషా, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజాపాలన సాధ్యం

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



హన్మకొండ చౌరస్తా: గత బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కాంగ్రెస్‌తోనే ప్రజాపాలన సాధ్యమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ సర్క్యూట్‌హౌజ్ రోడ్‌లోని విశాల్ భవన్‌లో మంగళవారం సుమారు వంద మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దశాబ్దకాలం పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ మొదటి నుంచి మోసపూరిత హామీలతో ప్రజలను మభ్య పెట్టిందని, అందుకే ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. పార్టీలో చేరిన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో తాళ్లపెల్లి రవీందర్, జాన్‌వెస్లీ, చిన్న, శ్యామ్, పులిశేరు అరుణ్, మనోహర్, సారయ్య, భిక్షపతి, అబ్రహం, మహేందర్, ఇజాజ్, నరేష్, మున్నా, రాజు, పున్నం , ప్రసన్న, జగదీష్, అవినాష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నాగరాజుపై ఆరోపణలు తగవు



సురేశ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

వర్ధన్నపేట : స్థానిక ఎమ్మెల్యే కేఆర్.నాగరాజుపై ఆరోపణలు తగవని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడైన సురేశ్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ సారంగపాణి అన్నారు. పట్టణంలోని ఎంఎంఆర్ గార్డెన్స్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టణ అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా సురేశ్‌కుమార్‌ను నాయకులు, కార్యకర్తలు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సురేశ్‌కుమార్, సారంగపాణి మాట్లాడారు. పార్టీ అధిష్టానం ఎమ్మెల్యేగా అభ్యర్థిగా నాగరాజు ప్రకటించిన తరువాత కూడా కొందరు నాయకులు ఓడించాలని చూశారని ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో అధికార పార్టీ నుంచి ఓ నాయకుడికి ప్యాకేజీ ఇప్పించి ఆ పార్టీలోకి పంపించి తిరిగి ఎమ్మెల్యేగా నాగరాజు గెలుపొందగానే అనుమతి లేకుండా, సమాచారం ఇవ్వకుండా పార్టీలోకి తీసుకోవడం అవమానించడం కాదా అని ప్రశ్నించారు. వీరాభిమానంతో ఆర్థిక ఇబ్బందులను సైతం లెక్కచేయకుండా పార్టీ ఎదుగుదలకు కృషి చేసిన నాయకుల, కార్యకర్తల భవిష్యతును తాకట్టు పెట్టి స్వప్రయోజనాలు చూసుకుని క్యాడర్‌ను వదిలేసిన నాయకులెవరో అందరికీ తెలుసన్నారు. పార్టీలో భవిష్యత్ ఉన్న నాయకులు క్రమశిక్షణ ఉల్లంఘణలకు పాలప్పడం సరికాదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మండలం నుంచి అధిక మెజారిటీ తీసుకురావడమే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలను కోరారు. సమావేశంలో నాయకులు మంచాల రామకృష్ణ, తుమ్మల రవీందర్, భీమా నాయక్, సిలువేరు శ్రీధర్, బెజ్జం పాపారావు, ఆరెల్లి ప్రభాకర్, మహబూబ్ నాయక్, రాఘవరావు, వెంకటేశ్వర్‌రావు, పెద్దబోయిన దేవేంద్ర, సుజాత, బక్కతట్ల రాజు, చందు రవి, రామగిరి వంశీ, రంజిత్, శేఖర్, చందులాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

రాయపర్తి : మండలంలోని మైలారం గ్రామానికి చెందిన నారోజు ఉపేంద్రచారి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి అతడి పదోతరగతి మిత్రులు మంగళవారం రూ.25 వేల సాయం అందజేశారు. తొలుత బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తోటి స్నేహితుడు మృతిచెందడంపై విచారణ వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపేంద్రచారి స్నేహితులు తుమ్మ రాంరెడ్డి, లెక్కల రవీందర్‌రెడ్డి, కుమారస్వామి, ఈరెడ్డి నర్సింహారెడ్డి, కంది కుమారస్వామి, గుమ్మడవెల్లి శ్రీధర్, బైరి యాకయ్య, మహిపాల్‌రెడ్డి, రజితరెడ్డి, హరితరెడ్డి, హేమలత, లక్ష్మి, సరిత తదితరులు పాల్గొన్నారు.

చరిత్రను వక్రీకరిస్తున్న మతోన్మాదులు



మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

న్యూశాయంపేట : వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి మతోన్మాదులు మతం రంగు పులిమి చరిత్రను వక్రీకరిస్తున్నారని సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి బి.చక్రపాణి అన్నారు. మంగళవారం హనుమకొండ సుందరయ్య భవన్‌లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మహిళా ఉద్యమ నేత మల్లు స్వరాజ్యం రెండో వర్ధంతి సభ జిల్లా కమిటీ సభ్యుడు జి.వెంకట్ అధ్యక్షతన జరుగగా ఆయన పాల్గొని స్వరాజ్యం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చక్రపాణి మాట్లాడుతూ.. వాస్తవ, అవాస్తవాలు తెలంగాణ ప్రజలందరికి తెలుసన్నారు. రానున్న కాలంలో ప్రజావర్గ పోరాటాలు విస్తృతంగా నిర్వహించడమే అమరజీవి మల్లు స్వరాజ్యంకు మనమిచ్చే ఘననివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వాసుదేవరెడ్డి, టి.ఉప్పలయ్య, నాయకులు వీరన్న, సంపత్, భానునాయక్, వెంకటయ్య, రవి, రాజు, లింగమూర్తి, స్వామిదాసు అరుణ, రమ పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

హన్మకొండ: ఆర్టీసీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ వరంగల్ రీజియన్ అధ్యక్షుడు సీహెచ్.రాంచందర్, కార్యదర్శి ఎల్లయ్య డిమాండ్ చేశారు. ప్రజాతంత్ర హక్కులు ప్రజలకు ఇస్తామని చెబుతున్న ప్రభుత్వం కార్మికులు, కార్మిక సంఘాల ప్రమేయం లేకుండా ఏకపక్షంగా 2017 వేతన సవరణను ప్రకటించడం అన్యాయమని వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సర్వీస్ కండీషన్స్, అలవెన్స్‌లు, ఫ్రెంజ్ బెనిఫిట్స్, సామాజిక భద్రత పథకాలైన ఎస్ఆర్‌బీఎస్, ఎస్‌బీటీ ట్రస్టుల నిర్వహణ నిధులపై ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టత లేదని తెలిపారు. పెరిగిన నిత్యావసర ధరలు, ఇతర ఖర్చులు పరిగణనలోకి తీసుకుని వేతన సవరణ చేయాలన్నారు. 21 శాతం ప్రకటించడంపై కార్మికులు నిరుత్సాహం ఉన్నారని, 30 శాతంతో ఫిట్‌మెంట్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. 2013 వేతన సవరణ బాండ్లకు సంబంధించిన ఎరియర్స్‌ను వెంటనే చెల్లించాలని వారు కోరారు. కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ వర్తింపజేయాలని, మాస్టర్ స్కేల్ ఇవ్వడంతో పాటు, ఇంక్రిమెంట్ రేట్ 5 శాతంగా నిర్ణయించాలని కోరారు. రిటైరైన ఉద్యోగులకు రావాల్సిన ప్రయోజనాలు వెంటనే అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

వృద్ధులకు డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలి

వరంగల్ అర్బన్ : వరంగల్‌లోని వృద్ధులకు డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని గ్రేటర్ వరంగల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేకు వయోవృద్ధుల సంఘాల ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ విద్యారణ్యపురి, ఓరుగల్లు వినియోగదారుల రక్షణ సమితి గోపాలపురం వారు కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా గోపాలపురంలో శ్మశానవాటిక, గ్రంథాలయ భవన నిర్మాణం ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఫంక్షన్‌హాల్‌లో, ప్రైవేటు, ప్రభుత్వ హాస్టళ్లలో జరుగుతున్న ఆహార వృధాను అరికట్టుట, నీటిని పొదుపుగా వాడుట, విద్యుత్ ఆదాపై చైతన్య కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. బల్దియా ద్వారా అన్ని ఫంక్షన్ హాల్లో, హాస్టళ్లలో స్టిక్కర్లు అంటించాలన్నారు. సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు నరసయ్య, యుగంధర్, సత్యనారాయణ, సాంబయ్య, యాదగిరి, రవీందర్ గౌడ్ బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడేను శాలువాతో సన్మానించారు.

వరంగల్ ఎంపీ టికెట్ 'దొమ్మాటి' కే ఇవ్వాలి



కోర్టు ఎదుట నినాదాలు చేస్తున్న న్యాయవాదులు

పరకాల: ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో పోలీసు ఉద్యోగాన్ని వదిలిపెట్టి రాజకీయాల్లోకి వచ్చిన పీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్యకే వరంగల్ ఎంపీ టికెట్ కేటాయించాలని పరకాల కోర్టు కాంగ్రెస్ లీగల్‌సెల్ కన్వీనర్ ఒంటేరు రాజమౌళి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మేరుగు శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు మంగళవారం పరకాల కోర్టు ఎదుట నినాదాలు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన ఎనలేని కృషి చేశారని అన్నారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం దొమ్మాటి సాంబయ్య శ్రమించారని అన్నారు. ప్రజల్లో మంచి పేరు ఉందని, సేవాగుణం కలిగిన సాంబయ్యను అధిష్టానం గుర్తించి ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరారు. వరంగల్ నుంచి దొమ్మాటి సాంబయ్య పోటీ చేస్తే భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని అన్నారు. అతని గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అధిష్టానం ఆలోచించి ఎంపీ టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు లక్కం శంకర్, దొగ్గెల రమేష్, జి.రాజేందర్, టి.సురేష్, జి.రాహుల్, సాయి, సాబీర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కోడేరు ఎంపీఓపై దాడి సరికాదు



ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న అధికారులు, ఉద్యోగులు

పరకాల : నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండల ఎంపీఓపై దాడిచేసిన ఎంపీపీపై చర్య తీసుకోవాలని పరకాల మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ అధికారులు, ఉద్యోగులు డిమాండ్ చేశారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం పిలుపు మేరకు పరకాల ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు, సిబ్బంది కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధి కొనసాగాలంటే అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు, ఉద్యోగులపై ప్రజాప్రతినిధులు భౌతిక దాడులు చేయడం అప్రజాస్వామికమన్నారు. దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంపీఓ ఇమ్మడి భాస్కర్, ఏపీఓ ఇందిర, కార్యాలయ సూపరింటెండెంట్ శైలశ్రీ, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'చేనేత అన్న బతుకు చిత్రం' వీడియో విడుదల



వీడియో రిలీజ్ చేస్తున్న శంకర్‌లింగం

శాయంపేట : చేనేతవస్త్ర తయారీ చేస్తున్న కార్మికుల కష్టాలను తెలుపుతూ ఆర్ సినీట్యూబర్ చేరాల రాకేష్ రూపొందించిన చేనేత అన్న బతుకు చిత్రం-1 వీడియోను పీఏసీ చైర్మన్ మామిడి శంకర్‌లింగం మంగళవారం విడుదల చేశారు. సభ్యులు బూర లక్ష్మీనారాయణ, రంగు ఆనందం, దిడ్డి ప్రభాకర్, మేనేజర్ మామిడి రామకృష్ణ యూట్యూబ్‌లో అప్లోడ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేనేత సొసైటీ చరిత్రను, కార్మికుల కష్టాలను తెలుసుకొని వీడియో చిత్రీకరించడం అభినందనీయమన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో చేనేత మిత్ర పేరిట ప్రతినెల రూ. 2000 చేయూత అందించారని, ప్రస్తుతం చేనేతమిత్ర అందడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించి చేనేతమిత్ర స్థానంలో రేవంతన్న చేనేత పింఛన్ పేరిట కార్మికులకు ప్రతినెల రూ. 2,000 బ్యాంకు ఖాతాలో జమచేయాలని కోరారు. వీడియో చిత్రీకరించిన రాకేష్‌ను అభినందించారు. మరిన్ని వీడియోలు చిత్రీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు ఫ్యాన్ల బహూకరణ



వేలేరు : ఫ్యాన్లు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు



శాయంపేట : బెంచీలను అందజేస్తున్న రవి

వేలేరు : మండలంలోని పీచర ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల సౌకర్యార్థం మదర్‌థెరీస్సా ఫౌండేషన్ సభ్యులు మంగళవారం రెండు ఫ్యాన్లను బహూకరించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు రఘునాయకుల ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు వస్తే విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు అందుతాయని అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదుగాయ రమేష్ ,శ్రీధర్ రెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాస్, రోహిత్, నవీన్, రాకేష్, సురేష్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలకు మాజీ సర్పంచ్ కందగట్ల రవి తన తండ్రి స్మారకార్థం సిమెంట్ బెంచీలను మంగళవారం అందించారు. పాఠశాలలో నిర్వహించే పేరేంట్స్ మీటింగ్‌లో విద్యార్థుల తల్లిదండ్రులు కూర్చోవడానికి ఇబ్బందులు పడుతున్న కారణంగా ఈ సదుపాయం కల్పించినట్లు ఆయన తెలిపారు. పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎంపీటీసీ శంకరాచారి, సదాశివుడు, రవి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.